# వరుడు

-వాణిశ్రీ

మనోరమకి తన ముప్పై ఆరో పుట్టినరోజున ప్రమోషన్ ఆర్డర్స్ చేతికి అందాయి. ఆమె చాలా ఆనందించింది. ఇక ఆ రోజు నుంచి తను ఆ బ్యాంక్ మేనేజర్. అప్పటివరకు మేనేజర్‌గా ఉన్న రంగనాధ్ రిటైరయ్యారు. మనోరమ అందరికీ స్వీట్స్, కూల్‌డ్రింక్స్ సర్వ్ చేయించింది. స్టాఫ్ అంతా ఆమెను అభినందించారు. మేనేజర్ సీట్లో కూర్చోబెట్టి బొకేలతో సత్కారించారు. అయితే మనోరమ తల్లి తాయారమ్మకి కూతురి ప్రమోషన్ వార్త ఏమంత సంతోషం కలిగించలేదు. మనోరమ తెచ్చిచ్చిన స్వీట్ పేకట్లో నుంచి ఒక్క స్వీటు కూడా తీసుకుని నోట్లో వేసుకోలేదు.

"ఏంటమ్మా నువ్వు? అదోలా ఉన్నావు? వంట్లో బాగాలేదా?" తల్లి ప్రక్కనే సోఫాలో కూర్చుని అడిగింది మనోరమ.

"వంట్లో బాగానే ఉంది. మనసే బాగాలేదు" అన్నది తాయారమ్మ.

"నువ్వు అస్తమానం టీవీ చూస్తూ కూర్చుంటావు. పాడు సీరియల్స్ అత్తాకోడళ్ల సవాళ్లు, వదినమీద మరిది కన్నేయడం, మరదలిమీద బావ అత్యాచారం వంటివన్నీ నీ మెదడును డిస్టర్బ్ చేస్తాయి. న్యూస్‌లో ఆడపిల్లలమీద యాసిడ్ దాడులు, కత్తితో నరకడాలు చూసి చలించిపోతావు. ఇక మనసేం బావుంటుంది?" అంది మనోరమ.

"అటువంటివి చూసి చూసి నా మెదడు మొద్దుబారిపోయింది. దాని గురించి కాదు, నీ గురించే నా దిగులు" అంది తాయారమ్మ.

"నాకేంటి? దర్జాగా ఉన్నాను. ఇప్పుడు బ్యాంక్ మేనేజర్ని" గర్వంగా అంది మనోరమ.

"నువ్వు బ్యాంక్ మేనేజర్ అయితే ఏంటి? డైరెక్టర్‌వి అయితే ఏంటి? నాకా వయసైపోతున్నది. నేను పోతే ఒంటరిగా ఎలా ఉంటావు? ఇప్పటికైనా ఆనందాన్ని పెళ్లి చేసుకో. నాకు తృప్తిగా ఉంటుంది" చెప్పింది తాయారమ్మ.

"రెండో పెళ్లివాడిని చేసుకుంటే అందరూ చిన్నచూపు చూస్తారమ్మ"

"వాడు పెళ్లి కాకముందు నిన్నే చేసుకుంటానన్నాడుకదా. మేనరికాలు మంచివికావు, సింగినాదం అంటూ ఏవేవో కబుర్లు చెప్పావు. వాడికి పెళ్లయిపోయింది. ఒక పిల్లాడు పుట్టాక పాపం భార్య చనిపోయింది. ఆ పిల్లాడిని అమ్మమ్మ, తాత తమ వూరు తీసుకునిపోయి పెంచుతామని అంటున్నారు. ఆనందం కూడా ఒప్పుకుంటున్నాడు. ఇంకా నీ అభ్యంతరం ఏమిటే?" అన్నది.

"చూద్దాంలే అమ్మా.. నువ్వు స్వీటు తీసుకో ముందు" అంటూ ఒక స్వీటు తల్లి నోట్లో పెట్టింది మనోరమ.

అరుణ వస్తూనే "కంగ్రాచ్యులేషన్స్. బ్యాంకు మేనేజర్‌వి అయ్యావటగా" అంది.

"థాంక్స్...రా లోపల కూర్చుందాం" అని అరుణను తన బెడ్రూమ్‌లో కూర్చోబెట్టింది.

"ఆంటీ బాగున్నారా?" అంటూ తాయారమ్మని పలకరించింది.

"ఏమిటే మీ అమ్మ అదోలా ఉంది?" అడిగింది అరుణ.

"ఏముందీ? నా పెళ్లి గొడవ. మా బావని పెళ్లి చేసుకోమంటుంది. నాకైతే రెండో పెళ్లివాడిని చేసుకుంటే అందరి దృష్టిలో చులకనగా వుంటుందని గిల్టీ ఫీలింగ్" చెప్పింది మనోరమ.

"నీకిప్పుడు ముప్పై ఐదేళ్లు. నలభై ఏళ్లలోపు ముప్పై ఐదుపైన ఉండే ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ దొరకాలంటే కష్టమే. మీ అమ్మ మనసులో ఆనందం ఉన్నాడు. తన తర్వాత నువ్వు ఒంటరిదానివైపోతావేమోననే దిగులు పడుతోంది పాపం. ఆమె ఉండగానే నువ్వు పెళ్లి చేసుకుంటే మంచిది" చెప్పింది అరుణ.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. సూటబుల్ మ్యాచ్ దొరకాలికదా. ఎవర్నిబడితే వాడిని కట్టుకుని కష్టాలు కొని తెచ్చుకోలేం"

"ఒక పని చేయి. పేపర్లో యాడ్ ఇద్దాం. అందులోనే నీ కండిషన్లు వేయిద్దాం. ఎవరైనా బ్యాచ్‌లర్ తగుల్తాడేమో?" అంది అరుణ.

మనోరమ తలూపింది.

★★★

మెట్రిమోనియల్ కాలమ్‌లో మనోరమ యాడ్ వేయించింది.ముప్పై ఐదు సంవత్సరాల యువతి, ఉద్యోగం ఉంది. నలభై వేలు జీతం, తగిన వరుడు కావలెను. నలభై ఏళ్ల లోపు ముప్పై అయిదు పైనవున్న బ్రహ్మచారి అర్హుడు. భార్య పోయినవారు, విడాకులు తీసుకున్నవారు అనర్హులు. వరుడు మంచి ఆరోగ్యవంతుడై ఉండి సిగరెట్లు, మందు అలవాట్లు లేకుండా ఉండాలి. ఉద్యోగం లేకపోయినా ఆర్థికంగా స్థితిమంతుడై ఉండాలి. పేపర్లో యాడ్ వచ్చి వారం రోజులు దాటినా ఒక్క ఫోన్‌కాల్ కూడా రాలేదు. అరుణ, మనోరమ ఆశ్చర్యపోయారు. ఇంకోసారి కూడా వేయించారు. ఎన్నిసార్లు వేయించినా ఎవరూ ఫోన్ చేయడంలేదు.

"మందు, సిగరెట్ తాగని వాడెవడూ ప్రపంచంలో లేడనుకుంటా?" అంది అరుణ.

"చూస్తే అట్లాగే ఉంది" అన్నది మనోరమ.

ఇక ఆశ వదులుకున్న మనోరమ మొబైల్‌కి ఒక కాల్ వచ్చింది.

"పేపర్లో మీ యాడ్ చూసాను. నా పేరు సత్యానందం. నలభై ఏళ్లు, బ్రహ్మచారిని."

మనోరమ అతన్ని ఆదివారం సాయంకాలం తన ఇంటికి రమ్మని అడ్రస్ చెప్పింది. అరుణను కూడా రమ్మంది. ఇన్నాళ్టికి ఒక బ్రహ్మచారి తగిలినందుకు ఇద్దరూ ఆనందించారు.

★★★

సాయంకాలం నాలుగుగంటలనుంచి సత్యానందం కోసం ఎదురు చూస్తున్నారు స్నేహితురాళ్లిద్దరూ. హాలంతా నీట్‌గా సర్దారు. సోఫా కవర్లు మార్చి టీపాయ్ మీద ఫ్లవర్‌వాజ్‌లో గులా

బీలు ఉంచారు. సత్యానందం తరపున వాళ్లు ఎందరొస్తారోనని కిలో స్వీట్స్, కాజూ పకోడీ, కూల్‌డ్రింక్స్ సిద్ధం చేసారు.

"ఏమిటే మీ హడావుడి?" అని తాయారమ్మ ప్రశ్నించినా అసలు విషయం చెప్పలేదు.

తల్లిని సర్‌ప్రైజ్ చేయాలని మనోరమ పెళ్లి చూపుల విషయం దాచి ఉంచింది.

"చుట్టాలొస్తున్నారమ్మా" అంది మనోరమ.

"చుట్టాలెవరే?"

"ఇప్పుడే వస్తారుగా...చూస్తావుగా?" అన్నది. తాయారమ్మకి అంతా ఆశ్చర్యంగా ఉంది. తనకి తెలియని చుట్టాలెవరా? అని ఆలోచనలో పడింది. బజ్జర్ మోగింది. ఆ వెంటనే "శంభో శంకర" అనే కేక వినిపించింది.

"ఎవడో అడుక్కునేవాడు బజ్జర్ కొట్టి మరీ అడుక్కుంటున్నాడు" అనుకుని చిరాకుపడింది.

గేటు దగ్గర కాషాయ వస్త్రాలు తొడుక్కుని, గడ్డం పెంచుకున్న వ్యక్తి కనిపించాడు."ఇప్పుడు కాదు, తర్వాత రావయ్యా బాబూ. అడుక్కోవడానికి వేళాపాళాలేదా?" అని కోప్పడింది మనోరమ.



“నేను అడుక్కునేవాడిని కాదమ్మా” అన్నాడతను సవరించుకుంటూ.

“మరేంటీ? జాతకాలు చెప్తావా? అలాంటివేం వద్దు” అన్నది చిరాగ్గా.

“ఇది మనోరమ ఇల్లేనా?”

“అవును”

“నేను సత్యానందాన్ని. ఈ రోజు కలుసుకోమన్నారు” అన్నాడు.

“ఎవరే” అంటూ బైటికొచ్చింది అరుణ.

మరోరమ బిత్తర చూపులు చూస్తోంది. బ్రహ్మచారి అంటే ఇతనా? సరాసరి హిమాలయాల నుంచి తపస్సులోంచి లేచి వచ్చినట్టున్నాడు.

“ఇతనే సత్యానందం” గుసగుసలాడుతూ అరుణ చెవిలో చెప్పింది.

“మైగాడ్” అన్నది అరుణ షాక్ తిన్నట్టయి పోతూ.

“శంభోశంకర” అంటూ సత్యానందం చనువుగా లోపలకు వచ్చేసాడు.


“నువ్వేగా మనోరమ” అన్నాడు మనోరమ ముందు నిలబడి.

“ఔను... భలే గుర్తుపట్టారే” అన్నది అరుణ.



## కరీనా సహకారం

కరీనా కపూర్-షాహిద్ కపూర్ జంటగా నటించిన ‘జబ్ వుయ్ మెట్’ సినిమా తర్వాత అంటే దాదాపు మూడేళ్ల తర్వాత ఇద్దరూ కలిసి నటిస్తున్న ‘మిలేంగే-మిలేంగే’ సినిమా చాలా కాలంగా పూర్తికాకుండా వుండిపోయింది. ఎప్పుడూ ఏదో సాకుతూ ఈ సినిమాకి దూరంగా వుంటూ వచ్చిన కరీనా ఇప్పటికి కనికరించినట్టుంది. డబ్బింగ్ కార్యక్రమానికి హాజరై పూర్తి చేసిందిట. అలాగే ప్రమోషనల్ వీడియోలకి కూడా సహకరించిందిట. దీంతో నిర్మాత బోనీకపూర్-దర్శకుడు సతీష్ కౌశిక్‌లు బోల్డు సంబరపడుతున్నారట. త్వరలోనే ఈ సినిమా వెలుగుచూస్తుందన్నమాట.




“ఎందుకు గుర్తుపట్టనూ... మనోరమ పెళ్లి కావాల్సిన బాలామణి. ఆమె ముఖం కళకళలాడిపోతోంది. పెళ్లి కళ వచ్చేసింది. నీకు పెళ్లయిపోయింది. పిల్లలు కలిగారు” అన్నాడు. అరుణకు వళ్లు మండిపోయింది. కానీ ఏమీ అనలేక వూరకుండిపోయింది.

“గుమ్మంలో నిలబెట్టేశారేం? ఇదేనా కాబోయే అల్లుడికి మర్యాద?”

మనోరమ తేరుకుని ‘కొని తెచ్చుకున్న తద్దినం’ అని గొణుక్కుంది. “పదండి లోపలకు” అంది.

సత్యానందం హాల్లోని సోఫాలో కూర్చున్న తాయారమ్మ దగ్గరకు వెళ్లి కాళ్లకు నమస్కరించి “ఆశీర్వదించు మాతా” అన్నాడు.

తాయారమ్మ హడిలిపోతూ “ఎవరు స్వాములూ మీరు?” అన్నది.

“నేను మీక్కాబోయే అల్లుడ్ని. సత్యానందం నా పేరు” అన్నాడు.

“సత్రం భోజనం, మఠం నిద్ర సన్యాసివి. నువ్వు నా అల్లుడేంటి నా బొంద. వెళ్లవయ్యా వెళ్లు. నీకేమైనా తిక్కా?” అన్నది కాళ్లెత్తి సోఫాలో ముడుచుకుపోతూ. సత్యానందం పకపకా నవ్వాడు.

“నేనీ వేషంలో రావడం తప్పే. నున్నగా గడ్డం గీయించుకుని సూటు బూటు వేసుకుని రావాల్సింది. కానీ పెళ్లి కుదిరితేనేగానీ వేషం మార్చొద్దన్నాడు మా గురువు. అందుకే ఇలా వచ్చాను. ఇప్పటివరకూ మీరన్నట్లు సన్యాసినే. ఇక సంసారి అవుదామని సంకల్పించాను” అన్నాడు.

“ఏమిటే ఇతగాడి గొడవ? అల్లుడంటాడేమిటి ఖర్మ?” అన్నది.

“అత్తగారూ! అంతా నేను చెప్తాను. మీ అమ్మాయి వరుడు కావాలని పేపర్లో ప్రకటన వేయించింది. అందులో వున్నదాన్నిబట్టి నేను తగిన వరుడ్ని. నాకు నలభై ఏళ్లు. సిగరెట్లు, చుట్టలు, బీడీలు తాగను. మద్యం ముట్టను. ఇక ఆస్తిపాస్తులంటారా? నగరం శివార్లలో ఆశ్రమం ఉంది. దాన్ని లీజుకిస్తున్నాను. నెలనెలా లక్ష రూపాయలు ఆదాయం” చెప్పాడు.

“ఇదిగో సత్యానందం... నీకెంత ఆదాయం ఉన్నా నా కూతుర్ని నీకియ్యను. సన్యాసివి నీకు పెళ్లెందుకు? వెళ్లవయ్యా వెళ్లు. మా అమ్మాయి ఎవరనుకున్నావు? బ్యాంకు మేనేజరు. ఏదో బిజినెస్ చేసేవాడికో, ఉద్యోగం ఉన్నవాడికో ఇస్తాను” అని మండిపడింది తాయారమ్మ.

“ఎంత బిజినెస్ చేసినా నాకున్న ఆదాయం ఉంటుందా?” అని ఏదో చెప్పబోతున్న సత్యానందాన్ని అడ్డుకుంది మనోరమ.

“సారీ...సత్యానందంగారూ. మీ సంబంధం నాకు కూడా ఇష్టంలేదు. ఇక దయచేయండి” అన్నది.

“ఇంటికి రమ్మని అవమానిస్తారా? నాకంటే బుద్ధిమంతుడు మీకు ముల్లోకాల్లోనూ వెతికినా దొరకడు.నలభై ఏళ్లుండాలి, పెళ్లి కాకుండా బ్రహ్మచారి కావాలి. పొగ తాగకూడదు, మద్యం ముట్టకూడదు. మీ షరతులకు తగిన వరుడు నాకంటే ఎవరూ ఉండరు. బాగా ఆలోచించుకుని కబురు చేయండి. ఇదిగో నా కార్డు” అని మనోరమ చేతిలో పెట్టి కోపంగా వెళ్లిపోయాడు సత్యానందం.

“ఆ సన్యాసి చెప్పింది నిజమేనే. నలభై ఏళ్లవరకు పెళ్లి కాకుండా బ్రహ్మచారులుగా ఎవరుంటారు? మఠంలో సన్యాసులు తప్ప. బ్రహ్మచారే కావాలంటే నీకీ జన్మలో పెళ్లికాదు. ఇప్పటికైనా నా మాట వినమ్మా. ఆనందం బావకి ఏం తక్కువ? ఒకసారి పెళ్లయిందన్న మాటేగానీ ఎంత బుద్ధిమంతుడు? నువ్వంటే ఎంత ఇష్టంగా ఉంటాడు. వాడిని పెళ్లి చేసుకోవడం నీ అదృష్టం. అదృష్టం తలుపుతడితే కాదనకూడదు” అన్నది తాయారమ్మ.

“నిజమేనే. మనం ఇష్టపడేవాడిని కాకుండా మనల్ని ఇష్టపడినవాడిని చేసుకుంటే సుఖపడతాం” అన్నది అరుణ.

“సరేనమ్మా నీ ఇష్టం” అన్నది మనోరమ తల వంచుకుని.

★